(సీరియల్ కథ)

# మీరే...
# చెప్పండి......!

★

రచన :

శ్రీ కె. బలరాంప్రసాద్.



(గత సంచిక తరువాయి)

తన పశుత్వాన్ని పూర్తిగా ఆమెపై విడిచి తనకేం పట్టనట్లు, వెళిపొయ్యాడు కృష్ణపై కోపం ద్వేషంతో, వూగిపోతోంది సరోజ.

ఆమె హృదయం భయంతో, గడగడ వణికి పోతోంది. జరగకూడని ఘోరంకి అమానుషంగా, జరిగి పోయ్యింది. ఆమె పూర్తిగా ఒక యంత్రమై కూర్చొంది.

అగ్నిగోళాల్లా ఎర్రబారిన కళ్ళు కోడిగ్రుడ్లలా వాచి పోయ్యాయ్! ముఖం అంతా ఛిన్న శరీరంలో ప్రతి అణువూ హూణమై పోయ్యింది!

ఆమెలో తొణికిసలాడుతున్నది తొంగి చూస్తోన్నది అమాయకమైన చూపులు'

బాగా కమిలిపోయి మండుతోన్న ఆమె ఛీలిని తలుచుకొంటూ యింకా మనసులో, కృంగి పోతోంది!

వేసుకొన్న జడ?

మనసూ మనిషీ పూర్తిగా షేపు మారి పోతే యిక జడ షేపు ఎలా వుంటోంది? యింకేం చెప్పను? వ్రాయను?

ఏడ్చి ఏడ్చి అలసి పోయింది సరోజ శరీరం వ్యధా భరితమైన మనసులో విరక్తి చూపులు మధ్య మధ్య చూస్తోంది.

కాఫీ చెయ్యటం పూర్తి చేసిన పద్మ వంట గదిలో నుంచి రెండు కాఫీలో అక్కడికి వచ్చి తనోటి తీసుకొని సరోజకు ఒకటి అందిస్తూ_

'తీసుకో!' అన్నది.

'ఎందుకూ?' ఎటో చూస్తూ, పొడిగా ప్రశ్నించింది సరోజ.

'భలే బాగుంది నీ ప్రశ్న. బెడ్ కాఫీ!"

బలవంతంగా యిచ్చింది ఆమెకు పద్మ.

దుఃఖం వుప్పెనలా సరోజను ముంచుకు వచ్చి వెక్కి, వెక్కి ఏడుస్తోంది.


'దొడ్లో కవాలున్నట్లు ఎందుకేడుస్తోన్నావ్?' కసిరిలా అన్నది పద్మ కొంచం కాఫీ త్రాగి.

మరీ కుమిలి పోతోంది సరోజ!


'కొంపలేం అంటుకోలేదులే! ముందు కాఫీ త్రాగు ఎవరికేనా మొదటిసారి ఏడుపే వస్తోంది.'

# "SELEKT" Motors and Pumps

IS: 325



For:- EFFICIANCY, ECONOMY AND TROUBLE FREE SERVICE



Manufactured by:

## CHITRA INDUSTRIES

COIMBATORE - 641 005.

Grams: "SELECT PUMP" Phone: 44548

: సేల్స్ బ్రాంచ్ :

## చిత్రా యిండస్ట్రీస్

5-1-446, రాణిగంజ్

సికిందరాబాద్-3 (ఎ. పి.) ఫోన్ : 77826

డిస్ట్రిబ్యూటర్స్ :

## లక్ష్మి ఏజెన్సీస్

రాణిగంజ్ : : సికిందరాబాద్-3.


'పద్మా! నన్నెందుకు యిలా తెచ్చావు?' బాధను దిగమ్రింగుతూ అన్నది సరోజ.

'నీకు 'హాయి' కావాలన్నావు. యిప్పించాను, మధ్యన నేనేం చేశానం'ది పద్మ.

'ఎంత ఘోరంగా అంటోన్నావు'

''ఘోరం' ఏమాత్రమూ కాదు. దాన్ని 'జీవితం' అంటారు' అని అంటోన్న ఆమె మాటలకు దాని చెంప కాయ లాగాలనిపించింది సరోజకు.

అంత ధైర్యం లేదామెకు. అదే వుండి వుంటే యింత వరకు ఏదీ నడిచేది కాదు.

మొత్తంపైన సరోజ చేత బెడ్ కాఫీని త్రాగించేసి ఓదారుస్తోంది పద్మ.

ఆనందం అవధులు లేకుండా వుంది పద్మకు. ఇక, తన చేతిలో వున్నది సరోజ!

'మనిషిచేత మొట్ట మొదట దేన్నైనా చేయించటం కష్టం. ఒక సారి చేయించిన తరువాత యిక తిరుగుండదు చివరి వరకూ!

'తెల్లారిపోతోంది! లే! లే! జాగ్రత్తగా సర్దుకో! ఎవరికీ, అనుమానం రాకుండా వుండాలి! పూర్వంలాగే సరదాగా యింట్లో తిరుగుతూ వుండాలి తెల్సిందా?, హితబోధ హెచ్చరిక చేస్తోంది పద్మ,

బరువుగా నిట్టూరుస్తూ మంచం మ్మీద నుంచి లేచింది సరోజ.

* * *

రాత్రి జరిగినదంతా మిత్రులతో పూసగుచ్చినట్లు చెప్పాడు కృష్ణ, గర్వంగా భుజాల్ని ఎగురవేస్తూ.

వారందరూ అదో పెద్ద గొప్ప ఘనకార్యంగా తలిచి అతన్ని ఆకాశానికి ఎత్తేసి, 'ది గ్రేట్ రొమాంటిక్ హీరో వంటే నువ్వే గురూ!' అంటూ రకరకాల బిరుదుల్ని తలోరకంగా అతకిస్తూ తెగపొగిడేస్తోన్నారు మిత్రబృందం.

గర్వంగా తలఎత్తి కాలర్ని ఎగరవేసి 'మనం తలుచుకుంటే సాధించలేనిది లేదు' అన్నాడు కృష్ణ.

'పేరుకు తగ్గ హీరోవులా!' ప్రశంసించాడో మిత్రుడు.

'మేమూ వున్నాం ఎందుకు? పాచి మొహాల్తో బ్రతికి పోతోన్నాంరా!' వాపోయాడు అసహ్యంతో మరో మిత్ర రత్నం.

మొత్తం మీద అందరూ కలిసి వూరికి వుత్తరాన గల కొండమీద పార్టీ చేసుకొంటోన్నారు.

అది కృష్ణ దిగ్విజయ యాత్రకు చిహ్నం!

* * *

'దయచేసి నన్నొదిలెయ్ పద్మా!'

'ఏం?'

'మనసేం బాగోలేదు!'

'అయ్యోపాపం! కృష్ణ ధ్యానం లోకి వచ్చావా?' కోపంగా పద్మను చూసింది సరోజ.

'అంత కోపమైతే ఎలా చెప్పు?' చమత్కారంగా ఎడం చేయిని వూపుతూ వింత అర్థం స్ఫురించేలా ప్రతి అక్షరాన్ని నొక్కి పలికింది పద్మ.

'నీకేం మహారాణివి! మధ్యన నేను ఛస్తోన్నాను!'

'నీ మాటలు మరీ చోద్యంగా వున్నాయి!' క్షణం ఆగి 'చిన్నమాట!' అన్నది పద్మ.

'ఈ రాత్రికి మాష్టరు కేంపునుండి రారు! మా యింటికి పడుకోవటానికి రా! అంటావు అంతేనా?' రుసురుసులాడుతో అంది సరోజ.

'అబ్బ! కరెక్టుగా చెప్పేశావే!'

'నేను మాత్రం రాను'

'ఓ సోస్! బెట్టు చేస్తోన్నావా?'

'కాదు, గుట్టుగా వున్న నన్ను నన్ను' దుఃఖంతో సరోజ గొంతు పూడి పోయి మాట పెగల్లేదు.

'బయటికి నటన కోసం మాత్రం వుద్దేశ్యం వుంది. అవునా?'

'పద్మా!' అంటూ బిగ్గరగా అరిచింది, వుక్రోషంతో సరోజ.

'అరిచే ధైర్యం నాకెక్కడిది?'

'నా బాధ నాకేం తెలుసు?'

'నాకేం తక్కువని చక్కగా 'హాయి'ని అనుభవిస్తోన్నావు!'

'బాధపడి నాకేం అక్కర్లేదు'

'అంటే మాత్రం ప్రయోజనమేముంది?'


'నన్నిలా వుండనీ! నా ప్రాణాలు తియ్యకు' అని ప్రతిమిలాడుతోంది సరోజ.

'నామాటవిని రాత్రికి రా!' ఆజ్ఞాపిస్తో అంది పద్మ.

మరి కాసేపు ప్రాధేయపడింది చివరికి పద్మ కాళ్ళు పట్టుకొంది సరోజ!


(C.K.C)

ELEPHANT BRAND




Carnataka Knitting Co.

TIRUPUR - 638 602.

★


**Sales Depot:**

No. 4-6-213, PAN BAZAAR,

SECUNDERABAD - 500 003.

THERE IS JOY

WHERE THERE IS




JOTHI

Engineering Works

Industrial Estate

MADURAI-625007.

--ATHMAS

అయినా లాభం లేక పోయ్యింది.

'వచ్చావో ధన్యురాలవు! నవ్వూ నీసుట్టూ నా చేతిలో వున్నాయి. జాగ్రత్త!' అంటూ సరోజను భయ పెట్టి వికృత నవ్వును పెదాలపై చిందిస్తోన్న పద్మను చూస్తోంటే –

పిచ్చిగా ఎటో చూస్తోన్నట్లుంది సరోజ

* * *

గిర్రున మూడు వసంతాలు తిరిగిపోయ్యాయి. రోజు రోజుకీ రెచ్చిపోతోంది పద్మ.

కృష్ణలాంటి వారి నుంచి సొమ్మును గుంజటం సరోజను వారికి అర్పించటం!

ఈ మూడేళ్ళలో ఏ ప్రమాదమూ సంభవించలేదు సరోజకు! అంటే గర్భవతిగా మారలేదు.

పద్మ చెప్పినట్లు చెయ్యక తప్పటం లేదు సరోజకు! ఆమెను ధిక్కరించదు అసహ్యించదు! తిట్టదు. ఏం అనదు! జీవచ్ఛవంలా బ్రతుకుతోంది!

మునుపటి ఆరోగ్యం లేదామెకు. శారీరకంగా, మానసికంగా పూర్తిగా చితికి పోయ్యింది సరోజ. పగిలిన గాజు ముక్కలన్నింటినీ ఓ చోట చేర్చి ఆకారం సృష్టించినట్లు తయారైంది సరోజ పరిస్థితి.

ఆమె యింటివద్ద ఎవరికీ ఈ విషయం తెలియదు.

వ్యవహారాల్ని గుట్టుగానే నడిపిస్తోంది పద్మ. ఒక నాటి రాత్రి జరిగిన సంఘటన ఎంత మరిచిపోదామని ప్రయత్నించినా అలా జరుగు తుంటోంది సరోజకు!

ఆరోజు –

యథాప్రకారంగా సరోజను ఆహ్వానించింది పద్మ. ఈ పాటికి మీకు అర్థమయ్యే వుంటోందను కొంటాను.

రాత్రి పన్నెండు కావటానికి మరో అరగంట వ్యవధి వుంది. నిద్రముంచుకు వచ్చి సరోజ మత్తుగా నిద్ర పోయ్యింది.

కృష్ణ వస్తే తలుపులు తెరవటానికని మెలకువతో వుంది పద్మ.

చిత్తుగా త్రాగి పావుగంట అనంతరం వచ్చి తలుపుల్ని తట్టాడు కృష్ణ.

వెళ్ళి తెరిచింది వాట్ని పద్మ.

'ఇదేది?' అడిగాడు సరోజను చూపిస్తూ – చెప్పింది పద్మ.

తన మాటాల్ని అందుకొంది పద్మ. కృష్ణ సిగరెట్ని వెలిగించాడు. ఇద్దరూ లోనికి ప్రవేశించారు.

లైటార్పి పోయింది పద్మ.

'వద్ద'న్నాడు కృష్ణ.

పద్మ తన మంచంపై వాలింది.

మెల్లగా సరోజ మంచంమీద కూర్చొన్నాడు కృష్ణ.

'ఛీ! నేను వచ్చేవరకూ తెలివిగా వుండాలని తెలియదూ!' మైకంతో తూలుతూ ఆమె యవ్వనాల్ని స్పృశిస్తూ అన్నాడు.

తృళ్ళిపడి లేచింది సరోజ.

ఉన్నపళంగా ఆమెను గావలించు కొంటూ పెదాల్ని ముద్దాడ బోయాడు.

సారా కంపు! పట్టుకోలేక భళ్ళున వాంతి చేసేసింది సరోజ! కృష్ణపై కొంత మంచంపై యింకొంత పడింది!

'ఛండాలం!' అని కోపంతో వుద్వేత్తున లేచి సరోజ చెంపను వాయించాడు విపరీతమైన కోపంతో.

దుఃఖం బాధ ఏం లేవు సరోజాలో!

పద్మ ఏం తెలియనట్లు వుంది!

అప్రయత్నంగా సరోజ కళ్ళల్లో నీళ్ళు మాత్రం గిర గిర తిరిగాయి.

'వెధవపని చేసింది చాలక ఎందుకేడుస్తావు?' సిగరెట్ని మరో సిగరెట్ తో వెలిగిస్తూ అన్నాడు.

'ఎంతో ఆశపడి వస్తే మాంచి ప్రసాదమే యిచ్చావు. త్వరగా యిదంతా ఎత్తు' అన్నాడు అసహ్యంతో.

అయిదు క్షణాల్లో అంతా శుభ్రం చేసేసింది సరోజ. తరువాత మంచంపై పరుండి పొయ్యింది అది మరీ విచారాన్నెత్తించింది కృష్ణకు.

'నవ్వన్నది లేదు ఎప్పుడూ ఏడుపే! సరదాగా అయిదు క్షణాలు కూడా కలిసుండవు' అంటూ ఆమె వక్షస్థలంపై ముఖాన్ని ఆనించి పోకిరీ చేస్తోన్నాడు,

అంతే! పై సంఘటనను ఆమె మరువలేదు.

కట్టుకొన్న భర్తయినా సరిగా భార్యపై చెయ్యి వేసుకోలేదు. కాని యిక్కడ ఆమెను కృష్ణ ఏమీకాము ఇదే! మన దుస్థితిక సంస్కారం!

ప్రతిరోజూ తింటోంది తిరుగుతోంది సరోజ! ఎలా? ఎందుకో! ఆమెకే తెలియదు.

గడువు తేదీ దాటిపొయ్యి పదిహేను రోజులు అయినా, సరోజకు బహిష్టురాలేదు. కంగారుతో విషయం పద్మకు చెప్పింది.

'ఏం భయం లేదు. ఇంటిదగ్గర, అనుమానం రాకుండా బహిష్టయినట్లు కూర్చొండిపో! తర్వాత సంగతి నేను ఆలోచిస్తా!' అభయ హస్తురాలి మల్లే అన్నది పద్మ.

వేరే గత్యంతరం మార్గం దొరక్క ఆమె చెప్పిన ప్రకారం చేసింది సరోజ.

మరో వారం రోజులు గడిచిపోయ్యాయి. 'నేనేం చెప్పినా ఫర్లేదంటావు! నాకేమో విపరీతమైన భయంగా వుంది. మా యింట్లో తెలిస్తే ఛంపేస్తారు' కంపిస్తోన్న కంఠంతో అన్నది సరోజ.

'ఎవరేం చెయ్యలేరు. విషయమంతా, కృష్ణకు తెలియపరిచాను. గర్భస్రావం మాత్రలు తెస్తాడు. ధైర్యంగా వుండు'.

'తప్పక తెస్తాడా?'

'నీకోసం ఏం చెయ్యమన్నా చేస్తాడు. ఏది తెమ్మన్నా తెస్తాడు'

'నువ్వే దిక్కు. ఈ విషయం బయటికి చెప్పలేను. లోనికి మింగాలేను! నా మనసు అదుపులో లేదు. ఏం చేస్తావో, నీదే భారం!' ఆవేదనా భరంగా అర్థిస్తోందామెను సరోజ.

'ఇదేం క్రొత్త కాదు! చాలా చోట్ల జరుగుతోన్నదే! నీలా అందరూ బెంబేలు పడిపోతున్నారా? ఇంట్లో వారికి అనుమానం రాకుండా, మనం ప్రవర్తించాలి! గుర్తుంచుకో'

'నా అవస్థ నీకు వచ్చివుంటే తెలిసి వుండేద'న్నది సరోజ, కొంచం కోపంగా.

'అహాఁ!'

'నువ్వు పుణ్యం కట్టుకోక పోతే, నేనేం చెయ్యలేను, అన్నింటికీ ఆ కృష్ణ పరమాత్ముడే వున్నాడ'న్నది వ్యంగ్యంగా పద్మ.

మౌనంగా వుండిపోయ్యింది సరోజ.

* * *

పద్మ పంపించిన వుత్తరం ద్వారా విషయాన్ని పూర్తిగా గ్రహించాడు. చీమ కుట్టినట్లు కూడా అవ్వలేదా మనిషి మనసుకు.

విషయం మిత్రులకి చెప్పాడు, అప్రయత్నంగా.

(సశేషం)